# మనం

# మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి

శుక్రవారం । 9 । మే । 2025 పేజీలు: 3




## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

మిడ్జిల్, మే 8 (మనం న్యూస్): మిడ్జిల్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో వివాహ శుభకార్యాలలో పాల్గొన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనుద్ రెడ్డి. వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంబడి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలు ఎవ్వరు వాట్సాప్ గ్రూపులో అనుచిత పోస్టులు

# తప్పుడు సమాచారం చేయొద్దు

### జిల్లా ఎస్పీ డి జానకి



మహబూబ్ నగర్, మే 8(మనం న్యూస్): ప్రజలు ఎవ్వరు వాట్సాప్ గ్రూపులో అనుచిత పోస్టులు, తప్పుడు సమాచారం చేయొద్దని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. దేశ సరిహద్దుల్లో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా మహబూబ్ నగర్ జిల్లాలో ముందస్తు భద్రత చర్యలు చేపట్టబడ్డాయి. జిల్లా వ్యాప్తంగా పోలీసులు అప్రమత్తంగా విధుల్లో ఉంటున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసుల సెలవులు రద్దు చేసి 24 గంటల పాటు విధుల్లో ఉండేలా చర్యలు తీసుకున్నామని ఎస్పీ అన్నారు. ప్రజలు ఎవ్వరు కూడా అనుచిత పోస్టులు, తప్పుడు సమాచారం ప్రసారం చేయొద్దు. దేశ భద్రత, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏవైనా వ్యాఖ్యలు చేయరాదు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టు చేయడం నిషిద్ధం. సోషల్ మీడియాలో పటిష్ట నిఘా కొనసాగుతుంది. చట్టానికి లోబడి వ్యవహరించాలి. అనుమానాస్పద వ్యక్తుల గురించి పోలీసులకు సమాచారం అందించాలి. గుర్తింపు లేకుండా ఉన్నవారికి లాడ్జలో వసతి కల్పించవద్దు. డ్రగ్స్, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడంలో సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.



# ప్రజాస్వామ్యంపై పోలీసుల దాడి

### ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన మండల జర్నలిస్టులు

మిడ్జిల్ ,మే 8 (మనం న్యూస్): విజయవాడ సాక్షి ఎడిటర్ పై పోలీసులు దాడి చేయడం ప్రజాస్వామ్యం పై దాడి చేయడమే నని మిడ్జిల్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు బరిగెల వెంకటయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట కల్వకుర్తి- జడ్చర్ల ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా ప్రజా సమస్యలు వెలికి తీసి పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులపై దాడి చేయడం విచారకరమని అన్నారు. పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం బాధాకరమన్నారు. సమాజంలో తప్పుచేసిన వారిని గుర్తించి చట్ట ప్రకారం శిక్షించేందుకు ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ప్రత్యేకించి -మిగతా 2లో

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి

# రాజీవ్ యువ వికాసం పథకం వర్తింపచేస్తాం

### ఊర్కొండ ఎంపీడీఓ కృష్ణయ్య...

### రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపికకు మౌఖిక పరీక్షలు...

ఊర్కొండ మే 08(మనం న్యూస్):అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రాజీవ్ యువ వికాసం పథకం వర్తింపచేస్తామని ఊర్కొండ ఎంపీడీఓ కృష్ణయ్య పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో మాదారం,గుడిగానిపల్లి, రేవల్లి,తిమ్మన్నపల్లి రాచాలపల్లి గ్రామాలకు చెందిన 175 మంది రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు మౌఖిక పరీక్షలు నిర్వహించినట్లు ఎంపీడీఓ కృష్ణయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరిట అమలు చేసే -మిగతా 2లో



# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రాజీవ్ యువ వికాసం పథకం వర్తింపచేస్తాం

**మొదటి పేజీ తరువాయి**

పథకాన్ని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి వచ్చేటట్లు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, యూకో బ్యాంక్ మేనేజర్ హరిచంద్ర ప్రసాద్,ఏపీఎం సంతోష్,ఎంపీఓ లక్ష్మణ్ నాయక్,బీసీ కార్పొరేషన్ బాధ్యులు వెంకటేష్, రవికుమార్,పంచాయతీ కార్యదర్శి రామచంద్రయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంపై పోలీసుల దాడి

**మొదటి పేజీ తరువాయి**

చట్టాల రూపకల్పన చేశాయని ఇందుకోసం కోర్టులు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. కారణం లేకుండా సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు చేస్తున్న నిరసన కార్యక్రమానికి మండల నాయకులు మద్దతు పలికారు . అదే సమయంలో వివాహ వేడుకలకు వెళ్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి సమస్యను వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు.

కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాల్ రెడ్డి ,రాఘవేందర్ రెడ్డి , రాజేష్ కుమార్ , శ్రీనివాస్, భీమ్ రాజు, కేశవ్ , నిరంజన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గౌస్ , నాయకులు సాయిలు, మల్లికార్జున్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, బంగారు , జహంగీర్, శివ, పర్వతాలు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి తనయుడి పుట్టిన రోజు వేడుకలు

**దోరేపల్లి లక్ష్మీ రవీందర్..**




జడ్చర్ల, మే 8 (మనం న్యూస్): మాజీ మంత్రి తనయుడి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించామని మాజీ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్. చర్లకొల్ల లక్ష్మారెడ్డి తనయుడు, చర్లకోల్ల స్వరణ్ పుట్టిన రోజు సందర్భంగా జడ్చర్ల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దొరేపల్లి లక్ష్మీ రవీందర్ వార్డు 08 వ వార్డు హౌసింగ్ కాలనీ లో ఉన్న వృద్ధాశ్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు , మున్సిపల్ ఛైర్పర్సన్ కోనేటి పుష్పలత నరసింలు , కౌన్సిలర్స్ ఉమాశంకర్ గౌడ్, బుక్క మహేష్, సతీష్, నందకిషోర్ గౌడ్, కోట్ల ప్రశాంత్ రెడ్డి , ఆలూరి శశి కిరణ్ , బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బి.కృష్ణా రెడ్డి, కొండల్ ,మహమూద్ తదితరులు పాల్గొని దుస్తులను, పండ్లను, పంపిణీ చేశారు.

# కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు




మిడ్జిల్ ,మే 8 (మనం న్యూస్): మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇసుక అనుమతులు రద్దు చేయాలని గ్రామస్తులు, రైతులు 11వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు.

గత కొన్ని రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. పంట పొలాలలో ఇసుక తీయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నకిలీ వే బిల్లు ల తో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెవెన్యూ , పోలీస్ అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఇసుక అనుమతులను రద్దు చేయాలని లేకపోతే పెద్ద మొత్తంలో ఆందోళన చేస్తావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాండు, నరేష్, రాజు, శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, జక్కపాండు తదితరులు ఉన్నారు.

# భారత్ సైన్యానికి మద్దతుగా ర్యాలీ



మిడ్జిల్ ,మే 8 (మనం న్యూస్): ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్న లక్ష్యంతో భారత సైన్యం మొదలుపెట్టిన ఆపరేషన్ సిందూర్కు మద్దతుగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలేసి కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహెల్గాం ఉగ్రదాడికి భారత్.. పాకిస్తాన్ మీద ప్రతీకారం తీర్చుకుంది. పాక్ ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గత అర్ధరాత్రి మిసైల్ అటాక్స్ చేసి సుమారు 80 మంది ఉగ్రవాదులను అంతమొందించిన విషయం తెలిసిందే. దీంతో ఇండియన్ ఆర్మీని ప్రతి ఒక్కరూ మద్దతుగా అవసరం ఉందని, ఉగ్రవాదంపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు.

భారత సైన్యానికి మద్దతుగా నిర్వహిస్తున్న ర్యాలీలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గౌస్, ఎస్స్ శివ నాగేశ్వర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యం గౌడ్, అధికారులు, వివిధ పార్టీల నాయకులు వెంకటయ్య,సాయిలు, మల్లికార్జున్ రెడ్డి, బుచ్చయ్య, ఉస్మాన్, జహంగీర్, నరేందర్ రెడ్డి, గంజి శేఖర్, శివ , కృష్ణ, బాలరాజు ,రమేష్ , జహీర్, నరసింహ ,నిరంజన్, కృష్ణారెడ్డి , రాములు, లింగం , అరవింద్, యాదయ్య , తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దారును సస్పెండ్ చేయాలి

**బిజెపి, బిజెవైఎం నాయకులు డిమాండ్**



మిడ్జిల్ మే 8 (మనం న్యూస్): డార్క్ మండలంలో ఇసుక అనుమతులు వెంటనే రద్దు చేయాలని బిజెపి, బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద బిజెపి నాయకులు ఆందోళన చేపట్టారు .

ఈ సందర్భంగా వారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ మిడ్జిల్ మండలంలోని భూగర్భ జలాలు అడుగంటి పోవడం తో అప్పటి అధికారులు మిడ్జిల్ మండలం ను డార్క్ మండలం గా గుర్తించారు.

కొత్తపల్లి గ్రామ శివారులోని పట్టా భూములలో ఇసుక రిచ్ లను వెంటనే రద్దు చేసుకోవాలని తాసిల్దార్ ను కోరగా పొంతన లేని జవాబులు చెబుతూ సమస్యను పక్కదో పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. పంట భూముల పక్కన ఇసుక తీయడం వల్ల భూగర్భ జలాలు అడగండి పోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న ...అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు . కొత్తపల్లి గ్రామ శివారులోని ఇసుక అనుమతులు రద్దు చేయాలని గత 11 రోజులుగా రైతులు ,గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్నికలలో భాగంగా మిడ్జిల్ మండలం లోని దుందుభి వాగు నుండి చెంచా ఇసుకను కూడా తరలించకుండా చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.

నేడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు ,గ్రామస్తులు కోరుతున్నారు. ఇసుక అనుమతులు రద్దు చేయాలని ఎంపీ అరుణమ్మకు వినతి పత్రం అందజేయగా తక్షణమే ఇసుక అనుమతులు రద్దు చేయాలని తాసిల్దార్ కు తెలిపారు. తాసిల్దార్ సమస్యలు పట్టించుకోకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాసిల్దార్ పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని కోరారు.

తాసిల్దార్ రాజు: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే పట్టా భూములలో ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ప్రభుత్వ అవసరాల కోసం ఇసుక అనుమతులు తీసుకున్నట్లు సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బుచ్చయ్య, వెంకట్ , వెంకట్ రెడ్డి , వాసుదేవ్ , శ్రీనివాసులు , నరేష్ , జంగయ్య , ఆంజనేయులు, వడ్డేతిరుపతయ్య, పరశురాములు, చంద్రశేఖర్ , అరవింద్ , నవీన్ , రైతులు పాండు ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు జేకే ట్రస్ట్ వారి ఆర్థిక సాయం



నవాబుపేట, మే, 8 (మనం న్యూస్): మండల కేంద్రంనికి చెందిన బడికల బుచ్చమ్మ గురువారం మృతి చెందారు. ఆమె మృతికి సంతాపం తెలిపిన జెకె ట్రస్ట్ చైర్మన్,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఏఎంసీ చైర్మన్ వి. నరసింహ చారి,జేకే ట్రస్ట్ కుటుంబం తరుపున అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులకు 5000/-రూపాయల ఆర్థిక సహాయన్ని జెకె ట్రస్ట్ చైర్మన్ వి. నరసింహ చారి,జెకె ట్రస్ట్ సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేకే ట్రస్ట్ సభ్యులు నవాబుపేట యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి**

**డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ 4 వ్యక్తులకు జైలు శిక్షతో పాటు జరిమానా**

కల్వకుర్తి మే08(మనం న్యూస్): మద్యం సేవించి వాహనాలు నడపరాదని కల్వకుర్తి ఎస్త్ర మాధవరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈనెల 7న ఉన్నతాధికారుల ఆదేశానుసారం నిర్వహించిన స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ 18 వాహనాల వ్యక్తులను గురువారం కల్వకుర్తి పట్టణంలోని కోర్టులో న్యాయమూర్తి కావ్య ముందు హాజరు పరచగా వీరిలో నుంచి న్యాయమూర్తి నలుగురు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్షతోపాటు 100 రూపాయల జరిమానా మిగతా 14 వాహనాలకు సరైన పత్రాలు నెంబర్ ప్లేట్లు లేని కారణనంగా జరిమానా విధించడం జరిగిందని ఎస్త్ర మాధవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని అన్నారు. రోడ్డు ప్రమాదాలు అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడిపితేనే జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టారీత్యా కఠిన చర్యలు తప్పవని సందర్భంగా ఆయన హెచ్చరించారు..

## మృతుడి కుటుంబానికి మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి ఆర్థిక చేయూత

ఊర్కొండ మే08(మనం న్యూస్): ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన నేరళ్లపల్లి రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.స్థానిక యువజన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాధారం గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి ఫోన్లో పరామర్శించారు.అనంతరం తన వ్యక్తిగతంగా 5000/- వేల రూపాయల నగదును యువజన కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరీఫ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుంజ ఆదినారాయణ,మాజీ వార్డు సభ్యులు రవి వాల్మీకి, వడ్డే శ్రీను,సేవాదళ్ మండల అధ్యక్షుడు పోలె గణేష్, నాయకులు ఆకుల దయాకర్, దార రాజు,అలకుంట శంకర్, కృష్ణయ్య,శ్రీను,జంగయ్య, అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

